ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

-18వ స్థానంలో వైఎస్ఆర్ జిల్లా

ప్రజాశక్తి కడప అర్బన్

ఇంటర్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ ద్వితీయ సంవత్సరం ఫలితాలను మంగళవారం మధ్యాహ్నం రెండు గంటలకు విడుదల చేశారు. మేలో నిర్వహించిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలను రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డ్ పరీక్షల నిర్వహణ అధికారి సుబ్బారావు విజయవాడలో విడుదల చేశారు. రాష్ట్రస్థాయిలో ద్వితీయ పరీక్ష ఫలితాలలో వైఎస్ఆర్ జిల్లా ద్వితీయ సంవత్సరం ఫలితాలలో 18వ స్థానంలో నిలిచింది. ద్వితీయ సంవత్సరంలో 4759 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 2592 మంది విద్యార్థులు పరీక్షలలో ఉత్తీర్ణులు అయ్యారు. 54 శాతం ఉత్తీర్ణతగా నమోదు చేశారు. మార్చి, సప్లిమెంటరీ రెండు కలిపి 90 శాతం ఉత్తీర్ణత సాధించారు.

జిజిహెచ్‌లో ఆడిట్ గుబులు

- సెక్యూరిటీ, శానిటేషన్, డ్రగ్స్ ఖర్చులపై ఫోకస్
- మీటర్ల ట్యాంపరింగ్, అద్దె చెల్లింపుల్లో గందరగోళం
- మూడు వారాలకుపైగా ఆడిట్ అధికారులు తిష్ట
- నేడు ఆడిట్ నివేదిక అందజేత?

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లా ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి నిర్వాహకుల్లో ఆడిట్ గుబులు నెలకొంది. 2015 నుంచి 2024 సంవత్సరం వరకు పదేళ్లుగా ఆడిట్‌కు నోచుకోలేదు. ప్రతి మూడేళ్లకు ఒకసారి ఆడిట్ చేయాల్సి ఉంది. ఇటీవల స్టేట్ ఆడిట్ యంత్రాంగం రాష్ట్రంలోని వైద్యశాలల ఆడిట్ నిర్వహణకు శ్రీకారం చుట్టింది. జిల్లా సర్వజన ఆస్పత్రి చేసిన ఖర్చులపై ఆడిట్ చేపట్టింది. 2019 నుంచి 2024 వరకు జిజిహెచ్ క్రయ,విక్రయ పద్దుల పారదర్శకతను పరిశీలించింది. మూడు వారాలుగా కడప నగరంలోని ఓ హోటల్, జిజిహెచ్‌లోని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలోని రెండేసి గదుల్లో ఆడిట్ యంత్రాంగం తిష్ట వేసింది. జిజిహెచ్ క్రయ, విక్రయాలు, రెండు క్యాంటీన్ల అద్దెలు, దోబి, ప్రాణ వాయువు, ఎంఆర్ఐ, సిటి స్కానింగ్ మీటర్ల ట్యాంపరింగ్ వంటి పలు విభాగాల్లో పెద్దఎత్తున లోపాలను గుర్తించినట్లు సమాచారం. కోట్లాది రూపాయల విలువ కలిగిన లోపాలపై జిజిహెచ్ నిర్వాహకుల్లో గుబులు రేగుతోంది. సెక్యూరిటీ, శానిటేషన్ చెల్లింపులను సైతం పరిశీలించింది. డ్రగ్స్ కొనుగోళ్లలో నెలకొన్న గందరగోళాన్నీ పరిశీలించినట్లు సంబంధిత అధికారి పేర్కొనడం గమనార్హం. కోట్లాది రూపాయల ఖర్చుల్లో పారదర్శకతకు అవకాశం లేకుండా పోయినట్లు సమాచారం. ఇంతటి అవకతవకలకు ఆస్కారం కలిగిన విభాగాలకు సంబంధించిన నివేదిక రూపకల్పనలో ఆడిట్ అధికారులు నిమగ్నమయ్యారు. సదరు విభాగాల అవకతవకలకు సంబంధించిన ఎవిడెన్స్ కాపీలను నివేదికకు జతపరిచే ప్రయత్నాల్లో ఉన్నట్లు సమాచారం. ఎవిడెన్స్‌లతో సహ ఆడిట్ నివేదికను స్టేట్ ఆడిట్ విభాగపు ఉన్నతాధికారులకు అందజేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. స్టేట్ ఆడిట్ ఉన్నతాధికారులు నివేదికను పరిశీలించిన అనంతరం అవకతవకల రికవరీ, లేదా బాధ్యులైన సంబంధిత అధికారులపై చర్యలకు సిఫారసు చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఆడిట్ నిర్వహణపై జిజిహెచ్ సూపరింటెండెంట్‌ను ఫోన్‌లో సంప్రదించగా ఆడిట్ యంత్రాంగం లోపాలను మా దృష్టికి తెచ్చిన మాట వాస్తవమేనని, అందుకు సంబంధించిన సమాచారాన్ని ఇచ్చామని పేర్కొనడం గమనార్హం.

ఉద్యోగాలిచ్చి విధుల్లో చేర్చుకోవాలి

- కంబైన్డ్ నోటిఫికేషన్ దరఖాస్తుదారుల వేడుకోలు

మీడియాతో మాట్లాడుతున్న అభ్యర్థులు

ప్రజాశక్తి - కడప అర్బన్

తమకు ఉద్యోగాలిచ్చి విధుల్లో చేర్చుకోవాలని కంబైన్డ్ నోటిఫికేషన్ దరఖాస్తుదారులు పేర్కొన్నారు. మంగళవారం కడప నగరం రిమ్స్ గవర్నమెంట్ మెడికల్ కళాశాల ఎదుట వారు మీడియాతో మాట్లాడారు. 2023, డిసెంబర్ 14న వివిధ రకాల ఉద్యోగాల కోసం నోటిఫికేషన్ ఇచ్చారని తెలిపారు. కడప, పులివెందుల కేన్సర్, మెంటల్ ఆసుపత్రిలో ఉద్యోగాల నియామకం కోసం కమాండ్ నోటిఫికేషన్ విడుదల చేశారని చెప్పారు. 208 పోస్టులు పారామెడికల్, అనస్తీసియా, రేడియాలజీ రకరకాల టెక్నికల్ కోసం కంబైండ్ నోటిఫికేషన్ ఇచ్చి ఎంపిక జాబితాను మార్చి 5 న విడుదల చేశారని పేర్కొన్నారు. మార్చి 12వ తేదీన సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కూడా పూర్తి చేశారని, అదే రోజున అపాయింట్మెంట్ ఆర్డర్ కూడా ఇవ్వాల్సి ఉండగా ఇంతవరకు పోస్టింగ్ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలిపారు. తమకు సరైన సమాధానం ఇవ్వటం లేదని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఉద్యోగాలు వచ్చినట్లుగా ధీమాతో ఉన్నామని చెప్పారు. అనంతరం రిమ్స్ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్‌కు కంబైండ్ నోటిఫికేషన్ దారులు వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఆమె ఏమి భయపడాల్సిన అవసరం లేదని, మీ ఫైల్స్ అంతా రెడిగా ఉందని, ప్రభుత్వం మారటం వల్ల తమకు హెడ్ ఆఫీస్ నుంచి ఆర్డర్ వచ్చేంత వరకు వేచి చూస్తున్నామని పేర్కొన్నారు. అపాయింట్మెంట్ వస్తుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కంబైండ్ నోటిఫికేషన్స్ దరఖాస్తుదారులు కార్తీక్, జ్యోతి, కుమార్, హరి, నాగరాజు, రాజశేఖర్, అశోక్ పాల్గొన్నారు.

కోర్టు ఆవరణలో నిలిచిన వర్షపు నీటిని చూపుతున్న గుర్రప్ప, అలీఖాన్

కడప కోర్టు ప్రాంగణం జలమయం

ప్రజాశక్తి - కడప

కడప నగరంలోని జిల్లా కోర్టు ఎదురుగా ఉన్న ప్రధాన మురుగునీటి కాలువ నిర్మాణాన్ని కడప కార్పొరేషన్ అధికారులు తీవ్రంగా జాప్యం చేయడంతో ఇటీవల కురిసిన వర్షపు నీరంతా జిల్లా కోర్టు ఆవరణలో నిలిచిపోయిందని కడప బారసోసేషన్ అధ్యక్షుడు బొగుల గుర్రప్ప నాయుడు ఆరోపించారు. ఫలితంగా న్యాయమూర్తులు, న్యాయవాదులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా కోర్టు పరిసర ప్రాంతాల్లో నిలచిన వర్షపు నీటిని ప్రెసిడెంట్ గురప్ప నాయుడు, సీనియర్ న్యాయవాది పటాన్ మహమ్మద్ అలీఖాన్, ఇతర న్యాయవాదులు, అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన కాలువ నిర్మాణాన్ని కార్పొరేషన్ అధికారులు జాప్యం చేయడం వల్ల వర్షపు నీరంతా జిల్లా కోర్టు ప్రాంగణంలోకి చేరి తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని విమర్శించారు. కార్పొరేషన్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినప్పటికీ నిర్లక్ష్యం వహిస్తున్నారని పేర్కొన్నారు. రోజూ వందల మంది ప్రజలు, న్యాయవాదులు, న్యాయమూర్తులు ఇతరులు జిల్లా కోర్టులో న్యాయ కార్యక కార్యకలాపాలకు రాకపోకలు సాగించదానికి వస్తుంటారని చెప్పారు. కొన్ని నెలల నుండి ప్రధాన కాలువ నిర్మాణాన్ని కొనసాగిస్తుండడం, సకాలంలో పూర్తిచేయడం చేయకపోవడం కారణంగా వర్షం పడినప్పుడల్లా జిల్లా కోర్టు జలమయం అవుతుందని చెప్పారు. ఆర్టీసీ బస్టాండు నుంచి కోటిరెడ్డి జంక్షన్ వరకు రోడ్లపై నీరు నిలవడం, ఆ నీరు కూడా జిల్లా కోర్టు ఆవరణలోకి వస్తున్నాయని తెలిపారు. కార్పొరేషన్ అధికారులు ఇప్పటికైనా వెంటనే స్పందించకపోతే న్యాయమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వర్షాలు కురుస్తున్నందున అధికారులు వెంటనే కాలువ నిర్మాణం పూర్తి చేయని పక్షంలో మరింత అసౌకర్యం, ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని కోరారు. వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

చింతకొమ్మదిన్నెలో అత్యధిక వర్షపాతం

ప్రజాశక్తి - కడప : చింతకొమ్మదిన్నె మండలంలో అత్యధికంగా 125.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. సోమవారం ఉదయం నుంచి మంగళవారం ఉదయం 8 గంటల వరకు జిల్లా వ్యాప్తంగా నమోదైన వర్షపాతం వివరాలు.. కడపలో 45.2, ఖాజీపేటలో 78.4, కమలాపురంలో 59.2, వల్లూరులో 63.8, చెన్నూరులో 111.6, పెండ్లిమర్రిలో 14.2, మైదుకూరులో 70.8, కొండాపురంలో 2.2, మైల వరంలో 10.4, పెద్దముడియం లో 18.4, రాజుపాలెం లో 88.2, దువ్వూరులో 76.2, చాపాడులో 36.2, ప్రొద్దుటూరులో 87.4, జమ్మలమడుగులో 53.4, ముద్దనూరులో 24.2, ఎర్రగుంట్లలో 15.0, సింహాద్రిపురం లో 6.4, లింగాలలో 15.2, పులివెందులలో 3.0, వేములలో 7.0, తొండూరులో 8.6 మిలీమీటర్ల వర్షపాతం నమోదైంది. వివన్ పల్లిలో 6.8, వేంపల్లిలో 10.6, చక్రాయపేటలో 8.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. జిల్లా వ్యాప్తంగా సగటున 29.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు ఆ శాఖ అధికారులు తెలిపారు.

విద్యా సంస్థల దోపిడీని అరికట్టాలి

ప్రజాశక్తి- పోరుమామిళ్ల

పట్టణంలోని ప్రయివేట్, కార్పొరేటు విద్యా సంస్థలు విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడీలకు పాల్పడుతున్నాయని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వీరపోగు రవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యా హక్కు చట్టాన్ని లెక్కచేయకుండా పట్టణంలోని విద్యాసంస్థలు నడుస్తున్నాయన్నారు. విద్యా శాఖ అధికారులు నిద్ర మత్తులో జోగుతున్నారన్నారు. ప్రయివేట్, కార్పొరేటు విద్య సంస్థలు విద్యా హక్కు చట్టానికి భిన్నంగా వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను నిలువుదోపిడీలకు పాల్పడుతున్నాయని పేర్కొన్నారు. విద్యా హక్కు చట్టానికి తూట్లు పొడుస్తున్నారని తెలిపారు. . విద్యా సంస్థలు విచ్చలవిడి తనానికి పాల్పడుతున్నా విద్యా శాఖా అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారన్నారు. ఫీజులు నియంత్రణ చట్టం తేవాలని, అధిక ఫీజులు అరికట్టాలని విద్య హక్కు చట్టం పట్టిష్టం చేయాలని పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పాలపడుతున్న విద్యాసంస్థలపై విద్యాశాఖలు చర్యలు తీసుకోకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భవిష్యత్తులో ఉద్యమ కార్యచరణ చేపడతామని తెలిపారు.

కమలకూరులో సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-అట్లూరు

మండలంలోని కమలకూరు గ్రామంలో దీర్ఘకాలంగా పరిష్కారం కానటువంటి స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు దుర్గమ్మ, రమణయ్య డిమాండ్ చేశారు. మంగళవారం కమలకూరులో ఏర్పాటు చేసిన వ్యవసాయ కూలీల సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్లు, మంచినీరు, తాగునీటి మురుగు కాల్వలు, వీధిలైట్ల సమస్యలున్నాయని పేర్కొన్నారు. వడ్డెర కాలనీలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని దీనివల్ల ప్రజలు, విద్యార్థులు అవస్థలు పడుతున్నారని పేర్కొ న్నారు. వెంటనే వీటిని పరిష్కరించాలన్నారు. గత ప్రభుత్వంలో సమ స్యలను అప్పటి నాయకులు, అధికారులుగాలికి వదిలేశారని, పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఉపయోగంలేకపోయిందని కొత్తగా ఏర్పడిన ప్రభుత్వంలోనైనా అధికారులు స్పందించి ప్రజా సమస్యలను వెంటనే పరిష్క రించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సుభద్ర, మాధవి, రత్తమ్మ ,చంద్రకళ, నాగమణి సులోచన మండల నాయకులు రవి, చంద్ర పాల్గొన్నారు.

మంత్రి, ఎమ్మెల్యేలను కలిసిన వైవీయూ విసి

ప్రజాశక్తి-కడప అర్బన్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రామ ప్రసాద్‌రెడ్డిని , కడప ఎమ్మెల్యే మాధవిని యోగి వేమన విశ్వవిద్యాలయం విసి ఆచార్య చింతా సుధాకర్, రిజిస్ట్రార్ ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్య కలిశారు. ముందుగా మంత్రిని కలిసి పుష్పగుచ్ఛ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. యోగి వేమన విశ్వవిద్యాలయం అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. రాయచోటిలో యోగి వేమన విశ్వవిద్యాలయం పోస్ట్ గ్రాడ్యుయేషన్ సెంటర్ స్థితిగతులను వివరించారు. ప్రభుత్వ విధానాల ప్రకారం విశ్వవిద్యాలయ ప్రగతికి పూర్తి సహకారం అందిస్తామని మంత్రి స్పష్టం చేశారని విసి తెలిపారు. విద్యాసంస్థల అభివృద్ధికి తను ఎప్పుడు ముందుంటానని మంత్రి చెప్పారు. అనంతరం కడప శాసనసభ్యురాలు మాధవిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కమలాపురం శాసనసభ్యులు పుత్త కృష్ణ చైతన్య రెడ్డి, నాయకులు పుత్త నరసింహారెడ్డిలను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. విశ్వవిద్యాలయ అవసరాలు, జరుగుతున్న అభివృద్ధి గురించి వివరించారు. వారు సానుకూలంగా స్పందిస్తూ విద్యాలయ అభివృద్ధికి తమ సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు.

రైతు చల్లగా ఉంటేనే రాజ్యం సుభిక్షం

- కలెక్టర్ వి.విజయ్ రామరాజు
- జిల్లా వ్యాప్తంగా 1,86,640 మంది రైతులకు రూ.37.328 కోట్ల పిఎం కిసాన్ నిధులు విడుదల

మహిళా రైతులకు మెగా చెక్కును అందజేస్తున్న కలెక్టర్ విజయ్‌రామరాజు, ఎమ్మెల్యే మాధవి

ప్రజాశక్తి-కడప అర్బన్

రైతు చల్లగా ఉంటేనే రాజ్యం సుభిక్షంగా ఉంటుందని విశ్వసించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్నదాతకు అన్ని విధాలా వెన్నుదన్నుగా నిలిచాయని కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. మంగళవారం దేశ ప్రధాని నరేంద్రమోడీ వారణాసి బహిరంగ సభ నుంచి పిఎం కిసాన్ సమ్మాన్ 17వ విడత నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమాన్ని వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించేందుకు కడప నగర సమీపంలోని ఊరుకురు వ్యవసాయ పరిశోధనా క్షేత్రం(కృషి విజ్ఞాన కేంద్రం)లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కలెక్టర్‌తో పాటు.. కడప ఎమ్మెల్యే ఆర్. మాధవి, జెసి గణేష్ కుమార్ హాజరయ్యారు. ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రధాని నరేంద్రమోడీ ప్రసంగాన్ని వీక్షించిన అనంతరం 17వ విడతగా జిల్లా వ్యాప్తంగా 1,86, 640 మంది లబ్ధిదారులైన రైతులకు రూ.37.328 కోట్లను మెగా చెక్కును అతిథుల చేతుల మీదుగా అందజేశారు. ప్రకృతి వ్యవసాయంలో కృషి శక్తి కార్యక్రమం ద్వారా శిక్షణ పొందిన ఎస్‌హెచ్‌జి మహిళలకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. అనంతరం వారి మనోభావాలను, అనుభవాలను కూడా రైతు మహిళలు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏడాదిలో మూడు విడతలుగా రూ. 2వేలు చొప్పున పంపిణీ చేసే పిఎం కిసాన్ సమ్మాన్ సాయం రైతులకు ఎంతో ఆర్థిక బలాన్ని చేకూర్చి పెట్టుబడి సాయంగా ఉపయోగపడుతోందన్నారు. ప్రభుత్వం వ్యవసాయంలో సంప్రదాయ పద్ధతులను అవలంభించడం ద్వారా మన ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ ఉన్న కొద్దిపాటి స్థలంలోనూ ఇంటి పరిసరాల్లోనే కిచెన్ గార్డెన్లను పెంచుకోవాలని సూచించారు. రైతులు ప్రకృతి సాగువైపు మొగ్గు చూపాలన్నారు. మహిళా రైతులకు డిఆర్‌డిఎ ద్వారా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రకృతి వ్యవసాయం సాగులో సర్టిఫికేషన్ ప్రోగ్రాం కోసం 4 సంవత్సరాలు క్షేత్ర స్థాయిలో సాగు చేయాల్సి ఉంటుందని తెలిపారు. తద్వారా మంచి శిక్షణతో పాటు ఆరోగ్యకరమైన, సంప్రదాయమైన పంటల సాగు దిగుబడులను సమాజానికి అందించవచ్చన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించే సదుపాయాలను సద్వినియోగం చేసుకుని, తక్కువ ఖర్చుతో అధిక లాభాలు అందుకోవాలని చెప్పారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ అన్నదాతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం మనది అన్నారు. ఈ ఏడాది 3వ విడతలో భాగంగా రూ.2 వేలు అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం సంతోషించదగ్గ విషయమన్నారు. దేశానికి వెన్నుముక అయిన రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని భావించిన ప్రధాని నరేంద్రమోడీ పిఎం కిసాన్ సమ్మాన్ ఆర్థిక సాయాన్ని అందిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామ సీమలో రైతులు సాగుబడిని పండుగ వాతావరణంలో చేపడుతున్నారన్నారు. కార్యక్రమంలో ఆర్‌డిఎ మధుసూదన్, డిఆర్‌డిఎ, మెప్మా పీడీలు ఆనంద్ నాయక్, సురేష్ బాబు, సెర్ప్ డైరెక్టర్, కెవికె శాస్త్రవేత్త వీరయ్య, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రోడ్డుపై ఉన్న నీటిని తొలగించాలి : కమిషనర్

ప్రజాశక్తి - కడప అర్బన్

డ్రెయిన్ శుభ్రతపై అధికారులకు సూచనలిస్తున్న కమిషనర్

సోమవారం రాత్రి కురిసిన వర్షాలకు రోడ్డుపై నీరు నిల్వ ఉండి ప్రజలకు ఇబ్బందులు కల్గిస్తోందని వెంటనే తొలగించాలని సిబ్బందిని కార్పొరేషన్ కమిషనర్ జి. సూర్య సాయి ప్రవీణ్ చంద్ ఆదేశించారు. మార్నింగ్ విజిట్‌లో భాగంగా మంగళవారం వై జంక్షన్, అప్సర రోడ్, పుష్పగిరి స్కూల్ సమీపంలోని కల్వర్ట్ శానిటేషన్, ఇంజినీరింగ్ విభాగ అధికారులతో కలసి పరిశీలించారు. రాత్రి నుంచి కురిసిన వర్షం వల్ల రోడ్డుపై నీటి నిల్వలను తొలగించేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. అప్సర రోడ్డు, మోర్ సూపర్ మార్కెట్ వద్ద నీరు నిలిచి ఉండడం గమనించిన డ్రైన్ లెవెల్స్ పరిశీలించారు. డ్రైన్‌లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించేలా చేయు విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. అప్సర జంక్షన్ వద్ద ఉన్నటువంటి వినాయకుడి గుడి ప్రక్కన డ్రైన్ వెడల్పు చేయడానికి ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. సంజన సర్కిల్ నుంచి పుష్పగిరి స్కూల్ వైపుగా వెళ్తున్నటువంటి స్ట్రాంగ్ వాటర్ డ్రైన్ పరిశీలించి నీటి ప్రవాహం పెరిగేందుకు, పైప్ కల్వర్ట్ వద్ద ట్రెంచ్ తీయించే విధంగా చర్యలు చేపట్టాలని ఇంజినీరింగ్ విభాగ అధికారులను ఆదేశించారు. డిస్పోజల్ పాయింట్ వద్ద కల్వర్టు ఏర్పాటు కోసం ప్రణాళికను వెంటనే సిద్ధం చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. సంవత్సరానికి ఒకసారి స్ట్రామ్ వాటర్ డ్రైన్‌కి సంబంధించి పూడికలు తీయించే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. గురుకుల విద్యాపీఠ్ వద్ద ఉన్నటువంటి ట్రాన్స్‌ఫార్మర్‌ను వెంటనే మార్పు చేయించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

హోంగార్డుల సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - కడప అర్బన్

ఇటీవల నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల్లో హోమ్‌గార్డుల సేవలు అభినందనీయమని రాయలసీమ హోమ్‌గార్డుల రీజనల్ కమాండెంట్ ఎం.మహేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం కడప సబ్ డివిజన్ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న హోమ్‌గార్డులకు వెల్ఫేర్ సమావేశం స్థానిక ఉమేష్ చంద్ర కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ జిల్లా పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని హోమ్‌గార్డులకు పిలుపునిచ్చారు. మెడికల్ బిల్లులను ప్రతి ఒక్క హోమ్‌గార్డు అవసరమైనపుడు దరఖాస్తు చేసుకోవాలన్నారు. హోమ్‌గార్డుల దైనందిన విధులు సవాళ్లతో కూడుకున్నవేనన్నారు. ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆరోగ్యంగా ఉన్నపుడే సమర్ధవంతంగా విధులు నిర్వర్తించడానికి వీలవుతుందన్నారు. విధుల్లో నైపుణ్యాన్ని బాగా మెరుగుపరుచుకోవాలని పలు మెలకువలు సూచించారు. డ్రిల్, కవాతు, ప్రముఖుల బందోబస్తు, ట్రాఫిక్ విధులు మరింత సమర్ధవంతంగా ఎలా నిర్వహించవచ్చో దిశానిర్దేశం చేశారు. హోంగార్డ్స్ సంక్షేమంలో భాగంగా పలు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్.ఐ శ్రీశైల రెడ్డి, హోంగార్డులు పాల్గొన్నారు.

హోం మంత్రిని కలిసిన డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్

ప్రజాశక్తి- గోపవరం

హోం శాఖా మంత్రి వంగలపూడి అనితను వైఎస్ఆర్ జిల్లా బద్వేల్‌కు చెందిన డాక్టర్ ఓబుళాపురం రాజశేఖర్ మంగళవారం విజయవాడలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. దళిత మహిళకు హోమ్‌శాఖ ఇచ్చి దళిత ప్రజలందరికీ న్యాయం చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు. తెలిపారు. రాష్ట్ర ప్రజలకు సమ న్యాయం చేస్తూ ప్రజా పరిరక్షణ చేయాలని తెలియచేశారు. డైనమిక్ మహిళగా ఆ పదవికి అనిత వన్నె తెస్తారని ఆకాక్షించారు.

విభిన్న ప్రతిభావంతులకు కమిటీ హాలు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి -గోపవరం

బద్వేల్ పట్టణంలో విభిన్నప్రతిభావంతులు సమావేశాలు నిర్వహించుకోవడానికి కమిటీ హాలు, ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేయాలని విభిన్న ప్రతిభావంతుల ఇళ్ల స్థలాల సాధన సమితి కార్యదర్శి షేక్ కదిరుల్లాబాషా కోరారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇళ్లు లేని వికలాంగులు పట్టణంలో 1100 మంది ఉన్నారని, వారిని ఆదుకోవడంలో గత ప్రభుత్వాలు విఫలం చెందాయని, ప్రస్తుత టిడిపి ప్రభుత్వమైన మూడు సెంట్లు ఇంటి స్థలంతో పాటు పక్కా బిల్డింగులు నిర్మించి కాలనీ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. కాలనీ ఏర్పాటు చేయాలని అధికారుల చుట్టూ తిరిగి వేసారి, మున్సిపల్ కార్యాలయం వెనుకాల గుడిసెలు వేస్తే, అధికారులు దౌర్జన్యంగా తొలగించి అన్యాయం చేశారని వాపోయారు. ఇప్పటి ప్రభుత్వమైనా తమ మొర ఆలకించి వికలాంగుల కాలనీ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో వికలాంగుల గౌరవాధ్యక్షులు వెంకటరమణ, వికలాంగుల నాయకులు చిన్నయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విభిన్న ప్రతిభావంతుల సమితి నాయకులు

స్కాలర్‌షిప్‌నకు ఎంపికైన మెడికల్ విద్యార్థులు

ప్రజాశక్తి - కడప

వైఎస్ఆర్‌యుహెచ్ఎస్, యుజిఎస్ఆర్ఎస్-2023 స్కాలర్షిప్ రూ. 10,000 అందుకునేందుకు కడప ప్రభుత్వ మెడికల్ కళాశాలలో నాలుగవ సంవత్సరం ఎంబిబిఎస్ విద్యనభ్యసిస్తున్న ఆర్తి కిరణ్, మూడవ సంవత్సరం ఎంబిబిఎస్ చదువుతున్న విద్యార్థి షణ్ముఖ శ్రీనివాస్ ఎంపికయ్యారు. ఆర్తి కిరణ్ 'అండర్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులలో నిద్ర పరిశుభ్రత, పగటిపూట నిద్రపోవటం' అనే అంశంపై పరిశోధన చేశారు. కమ్యూనిటీ మెడిసిన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏ దివ్యశ్రీ ఆధ్వర్యంలో ఆర్థి కిరణ్ ఈ పరిశోధన (రిసర్చ్) చేశారు. ఇందుకుగాను రూ 10,000 స్కాలర్షిప కు ఆర్తి కిరణ్ ఎంపికయ్యారు. షణ్ముఖ శ్రీనివాస్ ' టైప్-2 డయాబెటిస్ మెల్లిట్స్‌పైలో లక్షణ రహిత బాక్టీరియా" అనే అంశంపై పరిశోధన (రిసర్చ్) చేశారు. మైక్రో బయాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఖాజా మొహిదీన్ ఆధ్వర్యంలో షణ్ముఖ శర్మ ఈ పరిశోధన నిర్వహించి స్కాలర్షిప్‌కు ఎంపికయ్యారు.

చెక్‌ను అందజేస్తున్న ప్రిన్సిపల్



రికార్డులను పరిశీలిస్తున్న డిప్యూటీ డిఇఒ కృష్ణప్ప

ప్రభుత్వ నిబంధనలను తప్పక పాటించాలి

- డిప్యూటీ డిఇఒ కృష్ణప్ప

ప్రజాశక్తి - సింహాద్రిపురం

ప్రయివేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను తప్పకుండా పాటించాలని జమ్మలమడుగు డిప్యూటీ డిఇఒ కృష్ణప్ప సూచించారు. సింహాద్రిపురంలోని పలు ప్రయివేట్ పాఠశాలలను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాల తరగతి గదిలో గాలి, వెలుతురుతో పాటు టాయిలెట్లు, క్రీడా మైదానం తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన మేరకే ఫీజులు వసూలు చేయాలన్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తే ఆ పాఠశాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వివేకానంద పాఠశాల కరస్పాండెంట్ ఖాదర్ వలి పాల్గొన్నారు.

పోలవరం ప్రశ్నార్థకం కావడం దురదృష్టకరం

ప్రజాశక్తి - వేంపల్లె

ఎన్.తులసిరెడ్డి

పోలవరం ప్రశ్నార్థకం కావడం దురదృష్టకరమని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ నిర్లక్ష్యం, చంద్రబాబు, జగన్ ప్రభుత్వాల అసమర్థతతోనే పోలవరం ప్రశ్నార్థకం మారిందన్నారు. పోలవరం బహుళార్థసాధక జాతీయ ప్రాజెక్టు అన్నారు. పోలవరం కాంగ్రెస్ పార్టీ మానస పుత్రిక అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఉంటే ఎప్పుడో పూర్తయి ఉండేదన్నారు. ఆలస్యం అమృతం విషం అన్నట్లు జాప్యం అయ్యేకొద్ది పోలవరానికి కొత్త సమస్యలు వచ్చాయన్నారు. కేంద్రం నిధులు ఇవ్వని కారణంగా నిర్వాసితుల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. దీంతో అప్పర్ కాపర్ డ్యాం సకాలంలో పూర్తి కాలేదని తెలిపారు. 2020లో వచ్చిన వరదలకు డయాఫ్రమ్ వాల్ దెబ్బతిందని తెలిపారు. ప్రధాన డ్యాం కట్టాల్సిన స్థలంలో పెద్ద గోతులు ఏర్పడ్డినట్లు చెప్పారు. దీంతో గైడ్ బండ్ కుంగిపోయిందని వివరించారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాంకేతిక, ఆర్థిక ఇబ్బందులను పరిష్కరించి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ కోరుతోందని తులసిరెడ్డి పేర్కొన్నారు.

ప్రతి లబ్ధిదారుడికి బియ్యం పంపిణీ చేయాలి

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మండలంలోని ప్రతి రేషన్ కార్డుదారునికి ప్రభుత్వం అందించే రేషన్ బియ్యం అందించాలని తహశీల్దార్ భీమేశ్వరరావు సూచించారు. రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం ఆయన మండలంలోని రేషన్ షాప్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రతి రేషన్ డీలరు కార్డుదారులందరికీ బియ్యం అందించాలన్నారు. బియ్యం తూకాల్లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బియ్యం, చక్కర, గోధుమపిండి ఇతరత్రా వాటిని పంపిణీ చేసే సమయంలో ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ఇవ్వాలన్నారు. లేదంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం సీజనల్ వ్యాధుల పట్ల వైద్య శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శిరీష, ఆర్ఐ షేక్షావలి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంఇఒకు వినతిపత్రమిస్తున్న నాగరాజు

నిబంధనలు పాటించని విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

మండల పరిధిలో ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించని ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ప్రొద్దుటూరు నియోజకవర్గ అభివృద్ధి వేదిక కన్వీనర్ గంజికుంట నాగరాజు ఆధ్వర్యంలో మంగళవారం ఎంఇఒ శోభరాణికి వినతిపత్రమిచ్చారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న పలు ప్రయివేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనలను ఏమాత్రం లెక్క చేయడంలేదన్నారు. స్కూల్ ప్రారంభ దశలో ప్రభుత్వ అనుమతి పొందే చెక్‌లిస్టు ప్రకారం మొత్తం 24 అంశాల్లో ఏ ఒక్క అంశాన్ని కూడా పాటించకుండా ఇష్టానుసారంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.ప్రొద్దుటూరు నియోజకవర్గ అభివృద్ధి వేదిక సభ్యులు మహబూబ్ బాషా, రసూల్ బి పాల్గొన్నారు.

రామాలయానికి తలుపు వితరణ

ప్రజాశక్తి - ముద్దనూరు

మండల కేంద్రంలోని ఎస్వీ గిరి కాలనీలో పునఃనిర్మించిన రామాలయానికి మంగళవారం మండల నాయకులు డాక్టర్ కటికరెడ్డి మధుసూదనరెడ్డి ఆధ్వర్యంలో ఆయన కుమారుడు కటికరెడ్డి గుణవంతరెడ్డి ప్రధాన ద్వారం తలుపు వితరణ చేశారు. ఆలయాలు, చర్చి, మసీదుల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని దాతలు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం తరపున ఆలయాల సుందరీకరణకు, అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

నేడు అవధూత వీరయ్య స్వామి ఆరాధన

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని భద్రిపల్లె గ్రామంలో వెలసిన దిగంబర వీరయ్య స్వామి 47వ ఆరాధన మహోత్సవాలు బుధవారం నిర్వహిస్తున్నట్లు డెవలప్మెంట్ కమిటీ సభ్యులు తెలిపారు. గురుపూజ పుష్పాలంకరణతో కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. వివిధ గ్రామాల తాళాల భజన బృందాలచే 24 గంటల పాటు నిరంతరం కార్యక్రమం ఉంటుందన్నారు. బుధవారం రాత్రి శ్రీ సాయి నాట్య కళా సమితి అద్దంకి వారిచే భక్త చింతామణి పూర్తి నాటకం, శివలీల వైభవం ఉంటుందన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

భద్రిపల్లెలో వెలసిన దిగంబర వీరయ్య స్వామి ఆలయం

వరుస చోరీలు.. హడలెత్తుతున్న ప్రజలు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పట్టణ పరిధిలో పది రోజులుగా చోరీలు జరుగుతుండడంతో స్థానికులు హడలి పోతున్నారు. పట్టణ పరిధిలో రెగ్యులర్ సిఐ, ఎస్ఐ పోస్టులు ఖాళీగా ఉండడం వల్ల చోరీలు పెరగడానికి కారణమని పలువురు అభిప్రాయపడుతున్నారు. పులివెందుల పట్టణ పోలీస్‌స్టేషన్ సిఐగా ప్రస్తుత ట్రాఫిక్ సిఐ సురేష్‌రెడ్డిని ఇన్‌ఛార్జిగా నియమించారు. పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో రెండు ఎస్ఐ, ఒక సిఐ పోస్టులు ఉండగా ఎన్నికల కౌంటింగ్ తర్వాత ఎస్ఐ అరుణ్‌కుమార్ రెడ్డిని విఆర్‌కు పంపారు. సిఐ శంకర్‌రెడ్డిని అనంతపురం జిల్లాకు బదిలీ చేశారు. పోస్టింగులు ఖాళీగా ఉన్నాయి. ఏ అధికారికైనా మంచి పోలీస్‌స్టేషన్‌లో పోస్టింగు రావాలని కోరుకుంటారు. జిల్లాలో పులివెందుల పోలీసేస్టేషన్ ప్రధానమైంది. పులివెందుల అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో సిఐ, ఎస్ఐ పోస్టులు ఇస్తామంటే.. వామ్మో పులివెందులా మేం చేయలేం.. వేరేచోటకి వేయండి అని ఎస్పీకి మొర పెట్టుకుంటున్నట్లు ఆ శాఖలో గుసగుసలు వినిపిస్తున్నాయి. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సొంత ఊరు కావడం, టిడిపి నాయకుల వత్తిళ్లు తట్టుకొని ఇక్కడ పనిచేయడం అంటే కత్తిమీద సాములా ఉంటుందని అధికారులు వణికిపోతున్నట్లు తెలుస్తోంది. దీంతో పులివెందుల పోలీస్‌స్టేషన్‌లో పనిచేయడానికి పోలీసు అధికారులు పెద్దగా ఆసక్తి కనబరచడం లేదనడంలో ఎలాంటి సందేహం లేదు.


చెల్లాదెదురైన బీరువాలోని చీరలు (ఫైల్‌ఫొటో)

వరుసగా దొంగతనాలు

బైక్ చోరీలు, కూల్‌డ్రింక్స్, టీ, చికెన్ తదిత దుకాణాల్లో రోజుకో చోటా చోరీలకు పాల్పడుతున్నారు. పోలీస్ శాఖలో సిబ్బంది కొరత వల్ల చోరీలు పెరగడానికి కారణంగా చెప్పుకుంటున్నారు. ఈనెల 17న పట్టణ పరిధిలోని ప్రశాంతి నగర్‌లో ఎవరూలేని ఇంటిలో తాళాలు పగలగొట్టి 30 తులాల బంగారు, రూ.40 వేలు నగదు చోరీకి గురైంది. ఈనెల 13న మెయిన్ బజార్‌లోని ఓ కూలింగ్ షాపు పొగులగొట్టి దొంగతనానికి పాల్పడ్డారు. రోజుకోచోట ఇంటి దగ్గర పార్కింగ్ ఉంచిన వాహనాల నుంచి పెట్రోల్, డీజిల్ దొంగతనాలు కూడా మెండుగా జరుగుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని చోరీలకు అడ్డుకట్ట వేయాల్సి ఉంది. ఆ మేరకు ఖాళీగా ఉన్న సిఐ, ఎస్ఐ పోస్టులను భర్తీ చేయాలని ప్రజలు సూచిస్తున్నారు. ఆ దిశగా ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకోవాల్సి ఉంది.

అభివృద్ధిలేని జమ్మలమడుగు మున్సిపాలిటీ

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

జమ్మలమడుగు మున్సిపాలిటీ మూడేళ్ల నుంచి ఎలాంటి అభివృద్ధిలేకుండా దరిద్రంగా ఉందని ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి పేర్కొన్నారు. స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో మంగళవారం చైర్‌పర్సన్ శివమ్మ అధ్యక్షతన అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి విచ్చేశారు. 9 అంశాలతో కూడిన అజెండాను చదివి వినిపించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపాలిటీకి సాధారణ నిధులు ఎంత వస్తున్నాయి.. ఎంత ఖర్చు చేస్తున్నామనే దానిపై ప్రశ్నించారు? ఇందుకు మున్సిపాలిటీ నుండి సరైన సమాధానం రాలేదు. అజెండాలోని తొమ్మిదో అంశంలో ప్రభుత్వ జీవో ప్రకారం శానిటేషన్ వాహనాల డ్రైవర్లకు, పారిశుద్ధ్య సిబ్బందికి రూ. 24,500, రూ.21,000 వరకు జీతాలు ఇచ్చేందుకు కౌన్సిల్ తీర్మానం చేయాలని చెప్పగా అందుకు ఎమ్మెల్యే అడ్డుపడ్డారు. తాత్కాలికంగా గతంలో ఇచ్చే జీతాన్ని మాత్రమే ప్రస్తుతం ఇవ్వాలని తెలిపారు. మున్సిపాలిటీ సిబ్బందికి, డ్రైవర్లకు ప్రతినెల రూ.16 లక్షలు జీతాలు ఇచ్చే పరిస్థితి ఉందాని ప్రశ్నించారు. ఇందుకు కౌన్సిలర్లు ముల్లా జానీ, ముని సుబ్బారెడ్డి, బడిగింజల పుల్లమ్మ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అసలు మీటింగ్ పెట్టడమే లేదన్నారు. కొన్ని చోట్ల రోడ్లు వేశారా లేక వేయకుండా బిల్లులు చేశారా అనేది కూడా విచారించి నిధులు తిరిగి రాబట్టాలని ఎమ్మెల్యే తెలి పారు. వైస్ చైర్మన్ వంగదొడ్డి సింగరయ్య మాట్లాడుతూ గత సమా వేశాల్లో ప్రశ్నించకుండా ఇప్పుడే ఎందుకు ప్రశ్నించారని కౌన్సిలర్ ముల్లా జానీని కౌన్సిల్ సమావేశంలో నిలదీశారు. పలు సమస్యలను సమావేశం దృష్టికి తెచ్చారు. చివరిగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆక్రమణకు గురైన నగర పంచా యతీ స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకోవాలని కమిషనర్‌ను ఆదేశించారు. టిడ్కో ఇల్లు, జగనన్న కాలనీ సమస్యలపై మాట్లాడారు. కార్యక్రమంలో కమిషనర్ ప్రమోద్‌కుమార్, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. అంతకుముందు నగర పంచాయతీ తరపున ఎమ్మెల్యేకి సన్మానం చేయబోతే.. మూడేళ్లలో పని చేయనందుకు సన్మానం చేస్తున్నారా అని ప్రశ్నించి, సన్మానానికి అంగీకరించలేదు. కమిషనర్ ప్రమోద్ కుమార్ ఎమ్మెల్యే రాకను ఉద్దేశించి నగర పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానంటున్న ఆదినారాయణ రెడ్డికి అభినందనలు తెలపడంతో, వెంటనే ఎమ్మెల్యే జోక్యం చేసుకొని నగర పంచాయతీని అభివృద్ధి చేసేందుకే వచ్చానని పేర్కొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి

ఎన్నికల విధుల నిధుల్లో అవకతవకలు : డివైఎఫ్ఐ

ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

సార్వత్రిక ఎన్నికల విధుల్లో సిబ్బంది ఖర్చులకు ఎన్నికల సంఘం జమ్మలమడుగుకు రూ.కోటి 50లక్షలు నిధులు కేటాయించిందని, ఇందులో అవకతవకలు జరిగాయని వస్తున్న ఆరోపణలపై ఉన్నతాధికారులు విచారించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో శ్రీనివాసులుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ ఎన్నికల నిధులు దుర్వినియోగమయ్యాయని రెవెన్యూ కార్యాలయం కిందిస్థాయి సిబ్బంది బహిరంగంగా చెబుతున్నారని తెలిపారు. అయినా సంబంధిత అధికారులపై ఉన్నతాధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఎన్నికల నిధుల ఖర్చులపై ఈ మధ్యకాలంలో అధికారులు జమ్మలమడుగు తహశీల్దార్ కరుణాకర్‌కు నోటీసులు జారీ చేశారన్నారు. కలెక్టర్ జోక్యం చేసుకొని సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. క్రిందిస్థాయి ఉద్యోగులను చులకన భావంతో చూస్తూ అసభ్య పదజాలంతో మాట్లాడే డిప్యూటీ మండల రెవెన్యూ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు సూరి, కృష్ణారెడ్డి, సురేంద్ర పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా డ్రెయినేజీ.. చినుకుపడితే రోడ్లమీదే నీరు

ప్రజాశక్తి - మైదుకూరు

మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం తెల్లవారుజామున భారీ వర్షం కురిసింది. ఈ వర్షానికి కడప రోడ్డులోని పాత సాయిబాబా గుడి నుంచి మార్కెట్‌కు వెళ్లే వీధుల్లో డ్రెయినేజీ వ్యవస్థ సరిగాలేదు. వీధుల్లో సిమెంట్ రోడ్లపైకి మురుగు నీరు చేరింది. రోడ్లపై నిలిచిన మురికి నీటితో స్థానికులు, బాటసారులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మురుగునీరు, వర్షపు నీరు రోడ్లపై లేకుండా చూడాలని కోరుతున్నారు. చెత్త తీసుకొని వెళ్లే వాహనాలు వీధుల్లోకి రాక పోవడంతో ప్రతిరోజు చెత్త పేరుకుపోతోందని ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు తెలిపారు. ఇళ్ల ఆవాసాల మధ్య మురుగునీరు చేరి ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. అధికారులు తగు చర్యలు తీసుకొని సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

ఇంటి ఆవాసల మధ్య నిలిచిన మురుగు నీరు

భట్టి విక్రమార్కను కలిసిన కాంగ్రెస్ నాయకులు

'భట్టి'ని కలిసిన కాంగ్రెస్ నాయకులు

ప్రజాశక్తి - వేంపల్లె

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కాంగ్రెస్ నాయకులు కలిశారు. మంగళవారం హైదరాబాద్ ప్రగతి భవన్‌లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎపి మాజీ పిసిసి అధ్యక్షుడు శైలజానాథ్, పులివెందుల కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ధృవకుమార్‌రెడ్డి, అనంతపురం డిసిసి అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి భట్టి విక్రమార్కతో రాష్ట్ర రాజకీయాలపై చర్చించారు. 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వచ్చిన ఓటింగ్ శాతంపై కూడా చర్చించారు. ఎపిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కష్టపడి పని చేయాలని ఆయన సూచించారని తెలిపారు.

ప్రతి ఒక్కరూ పరిసరాల శుభ్రత పాటించాలి

ప్రజాశక్తి - ముద్దనూరు

ప్రతి ఒక్కరూ పరిసరాల శుభ్రత పాటించాలని మలేరియా యూనిట్ అధికారి లక్ష్మయ్య, ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి సూచించారు. మండ లంలోని దేనేపల్లెలో సిబ్బంది జ్వరం, లార్వా సర్వే నిర్వహించారు. పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించారు. సర్వేను అధికారులు సంద ర్శించారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకునేలా ఆరోగ్య విద్య ద్వారా అవగాహన కల్పించి చైతన్య వంతులను చేయాలని సిబ్బందికి సూచించారు. గ్రామంలో జ్వరం కేసులు నమోదు కాలేదన్నారు. వాటర్ ట్యాంక్ క్లోరినేషన్ చేయించాలని స్థానికులు కోరారని తెలిపారు. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ జాసన్, సిబ్బంది పాల్గొన్నారు.

IN THE COURT OF THE HONORABLE PRINCIPAL DISTRICT JUDGE : KADAPA
I.A.No. 1602/2023
T.O.P.No.45/2023
O.S.No. 82/2015 on the file of 2nd additional District Judge, Proddatur

T.Mahaboob Basha and Others.
...Petitioners/D1,3,4,5&9
Vs
Pathan Mahaboon Chand Rep.by her Power of attorney Holder Pathan Inthiyaz Khan having died her LRs. the Respondents/Plaintiffs No.1 to 11., Patan Sathar Khan and others.
10) Patan Zareena, W/o Ameer Basha, Sathar Khan, aged about 35 years, Muslim, House wife, residing at D.No.5/553, Siva Nagar, Nellore Road, Badvel town and Mandal, Kadapa District.
12) Badveti Rama Lakshumaiah, S/o Venkata Subbaiah, aged about 58 years, Hindu, Business, residing at D.No.4/447, Chinna Chowk, Kadapa City and District.
...Respondents/Defendants No.10 and 12

నోటీసు
పై పిటిషనులో మీకు నోటీసు పంపమని నోటీసు పంపగా మీరు తీసుకొనననందునవలన పై కోర్టు 19.06. 24వ తేదీన ఉదయం 10.30 గంటలకు పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు వున్న ఎడల తెలుపుకోవలెను. లేనంతట పరోక్షముగా తీర్మాణించబడును.

//By Court Order//
S.MASTHAN VALLI
M.Com., L.L.B.,
Advocate & Notary,
Kadapa.

IN THE COURT OF THE HONORABLE PRINCIPAL DISTRICT JUDGE : KADAPA
T.O.P.No.45/2023
O.S.No. 82/2015 on the file of 2nd additional District Judge, Proddatur

T.Mahaboob Basha and Others.
...Petitioners/D1,3,4,5&9
Vs
Pathan Mahaboon Chand Rep.by her Power of attorney Holder Pathan Inthiyaz Khan having died her LRs. the Respondents/Plaintiffs No.1 to 11., Patan Sathar Khan and others.
10) Patan Zareena, W/o Ameer Basha, Sathar Khan, aged about 35 years, Muslim, House wife, residing at D.No.5/553, Siva Nagar, Nellore Road, Badvel town and Mandal, Kadapa District.
12) Badveti Rama Lakshumaiah, S/o Venkata Subbaiah, aged about 58 years, Hindu, Business, residing at D.No.4/447, Chinna Chowk, Kadapa City and District.
...Respondents/Defendants No.10 and 12

నోటీసు
పై కోర్టులో మీ పైన O.S.No.82/2015 II A.D.Judge, Proddatur కోర్టు నుంచి ట్రాన్స్‌ఫర్ చేసి I.A.No.1602/23 in T.O.P.No.45/2023 Interium స్టే కోరుచు నోటీసు పంపగా మీరు తీసుకొనననందునవలన పై కోర్టు 19.06. 24వ తేదీన ఉదయం 10.30 గంటలకు పై కోర్టు లో హాజరై ఏమైనా ఆక్షేపణలు వున్న ఎడల తెలుపుకోవలెను. లేనంతట పరోక్షముగా తీర్మాణించబడును.

//By Court Order//
S.MASTHAN VALLI
M.Com., L.L.B.,
Advocate & Notary,
Kadapa.

శిథిలావస్థలో ఉన్న ధయాంఖాన్‌పల్లె తరగతి గది

శిథిల భవనాల్లో చదువులేలా..!

ప్రజాశక్తి - ఖాజీపేట

ప్రతి ఒక్కరికి ప్రాథమిక విద్యను అందించడం ప్రభుత్వ కనీస బాధ్యత. ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధి కోసం కోట్లాది రూపాయల నిధులను ఖర్చు చేస్తున్నా క్షేత్రస్థాయిలో మాత్రం సమస్యలు ఎక్కడికక్కడ అలానే ఉన్నాయి. విద్యా సంవత్సరం ప్రారంభమైనా ఆయా శాఖల అధికారులుగానీ, ప్రభుత్వం గానీ తరగతి గదుల గురించి పట్టించుకున్న దాఖలాలు లేవు. ధయాంఖాన్‌పల్లె పాఠశాల తరగతి భవనం పూర్తిగా దెబ్బతింది. గది పైకప్పు పెచ్చులూడుతోంది. నూతన తరగతి భవనాల మంజూరు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినా ఎలాంటి అనుమతులకు నోచుకోవడం లేదు. ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులు అందరూ ఇదే పాఠశాల గదులలో, వరండాలో కొందరు, తరగతి గది లోపల కొందరూ విద్యార్థులు చుదువు కుంటున్నారు. వర్షాకాలం వస్తే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి. శిథిలావస్థకు చేరిన భవనాన్ని తొలగించి కొత్త భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, గ్రామస్తులు కోరుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత ఉన్నత అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

ఎమ్మెల్యేకు సమస్యలను వివరిస్తున్న మల్లు గోపాల్‌రెడ్డి

ఎమ్మెల్యే దృష్టికి పలు సమస్యలు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డిని, నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి భూపేష్ రెడ్డిని మంగళవారం దేవగుడిలోని తమ నివాసంలో ఎర్రగుంట్లకు చెందిన పలువురు నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపి, ఘనంగా సత్కరించారు. అనంతరం పట్టణంలోని పలు సమస్యలను మల్లు గోపాల్‌రెడ్డి ఎమ్మెల్యే, భూపేష్ దృష్టికి తీసుకెళ్లారు. చిలంకూరు గ్రామ సమస్యలను ఎంపిటిసి నవీన్, నాయకులు బాల అంకిరెడ్డి, నాగేశ్వరరెడ్డి తెలుపగా సంబంధిత అధికారులకు చెప్పి వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని ఎమ్మెల్యే, భూపేష్ రెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో శివారెడ్డి, లక్ష్మీనారాయణ, శివ శంకర్‌రెడ్డి, శ్రీను, అభిలాష్‌రెడ్డి, ఆంజనేయరెడ్డి, శివ, వెంకటసుబ్బయ్య, చెన్నారెడ్డి, విగ్నేష్, గోపాల్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే 'ఆది'ని కలిసిన మధుసూదనరెడ్డి

ముద్దనూరు : జమ్మలమడుగులోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డిని మంగళవారం మండల నాయకులు డాక్టర్ మధుసూదనరెడ్డి, యువ నాయకులు గుణవంతరెడ్డి కలిసి ఘనంగా సన్మానించారు. మండలంలోని అభివృద్ధి పనులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లామన్నారు. గ్రామాల్లో సమస్యలు, ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని కోరామన్నారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు మధుసూదన్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సురేంద్రనాథ్ రెడ్డి, సాగర్ బాబు, వినోద్, రాజా, నాగరాజు పాల్గొన్నారు.

'పిఎం కిసాన్ సమ్మాన్ నిధి' మంజూరు

ప్రజాశక్తి - ముద్దనూరు

17వ విడత పిఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద కేంద్ర ప్రభుత్వం మంగళవారం నిధులు మంజూరు చేసినట్లు ఎఒ వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 23 రెవెన్యూ గ్రామాల పరిధిలో ఉన్న 6,216 మంది అర్హులైన రైతులకు ఒకొక్కరికి రూ.2వేలు చొప్పున కేంద్ర ప్రభుత్వం రూ.1.24 కోట్లు నిధులు మంజూరు చేసిందన్నారు. ఈ నగదు రైతుల ఖాతాల్లో జమ చేస్తుందన్నారు.

ఉపాధ్యాయులకు ఫిజియోథెరపీపై శిక్షణ

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

మండల పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మంగళవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలోని సభా భవనంలో ఫిజియోథెరపీపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. నిజాం హాస్పిటల్, హైదరాబాద్ నుండి డాక్టర్ సంతోష్ కుమార్ విచ్చేసి ప్రధానోపాధ్యాయులందరికీ శిక్షణనిచ్చారు. శిక్షణలో భాగంగా సెల్‌ఫోన్ వాడకంపై తగు సూచనలు అందించారు. దైనందిన జీవితంలో ఫిజియోథెరపీ అవసరం, దాని ఆవశ్యకతను వివరించారు. వైద్యులు ఫిజియోథెరపీపై డెమో ఇచ్చారు. మండల విద్యాశాఖ అధికారి శివప్రసాద్ మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలను పాఠశాల స్థాయిలో విద్యార్థులతోపాటు తల్లితండ్రుల సమావేశాల్లో వారికి కూడా అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు వెంకటేశ్వర్లు, ఐఇఆర్ పి.రవికుమార్, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ సతీష్, మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఫిజియోథెరపీపై అవగాహన కల్పిస్తున్న వైద్యులు

Union Bank of India (A Government of India Undertaking)
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మండి బజార్ శాఖ
15-455, హబీబుల్లా స్ట్రీట్, శారదా నిలయం, మండి బజార్, కడప-516001,
సంప్రదించాల్సిన నం. 6302355144.

తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలం ప్రకటన

దిగువ పేర్కొన్న వ్యక్తులుకు ఇందుమూలంగా తెలియజేచేయబడుచున్నది ఏమనగా, రుణ ఖాతాలో బకాయిలను చెల్లించుటలో వారు విఫలం చెందారు, బ్యాంకు నుండి వారికి నోటీసులను రిజిస్టర్డు పోస్టుద్వారా పంపడం జరిగినది. కావున ఇందుమూలంగా వానికి తెలియజేయబడుచున్నది ఏమనగా, బకాయాలను మరియు ఇతర చార్జీలను చెల్లించి మరియు తాకట్టుపెట్టిన ఆస్తులను 03.07.2024న లేదా ముందుగా విడిపించుకోగలరు, విఫలం చెందిన ఏదైతే, సదరు ఆస్తులు ఏదేని తదుపరి నోటీసు ఇవ్వకుడానే 04.07.2024న లేదా ఏదేని ఇతర సౌలభ్యమైన తేదీన సా॥ 4గం.లకు బ్యాంకు ఆవరణలో రుణగ్రహీతల పూర్తి బాధ్యతపైననే బహిరంగ వేల లో బ్యాంకుచేత విక్రయించబడుతుంది.

క్ర.సం.	లోన్ తేది	లోన్ నంబరు	రుణగ్రహీత పేరు & చిరునామా
1	06/12/2024	175316540000721	1) షేక్ మియా సాహెబ్ తండ్రి షేక్ చిన్న మియా సాహెబ్, డోర్ నం.9/84-2-3-2, ఎ-1 నగర్, సాయిపేట, కడప. ఫోన్: 7330705952.
2	27/12/2024	175316630000289	

తేది: 18.06.2024 బ్రాంచి మేనేజరు